# ఇంటింటికీ సంక్షేమ పథకాలు

- కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
- బోధన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి షకీల్


ఎడపల్లి మండలం ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో మాట్లాడుతున్న బోధన్ బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్

ఎడపల్లి, నవంబర్ 22: సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అవి కొనసాగాలంటే బీఆర్ఎస్కు ఓటువేసి కేసీఆర్ను మళ్లీ సీఎంను చేయాలని బోధన్ బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. మండలంలోని అంబం, ఏఆర్పీ, బ్రాహ్మణ్పల్లి, జైతాపూర్, ఎమ్మెస్సీ ఫారం, ధర్మారం, ఒడ్డెపల్లి, జంలం, ఠాణాకాలన్, కుర్నపల్లి, మంగళ్పాడ్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి ఎన్నో పథకాలు సీఎం కేసీఆర్ ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ను మళ్లీ గెలిపిస్తే రైతుబంధు పెట్టుబడి సాయాన్ని రూ.16వేలకు పెంచుతామని, మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా రూ.3వేల సాయం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్పర్సన్ రజితా యాదవ్, ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేరడి శ్రీరామ్, సొసైటీ చైర్మన్ పాల మల్కారెడ్డి, సర్పంచు ఆకుల మాధవి శ్రీనివాస్, ఎంపీటీసీలు బాబా, పద్మా ముత్తన్న, స్రవంతీ పోతన్న, వనజా నాగరాజు, సీనియర్ నాయకులు ఎల్లయ్య యాదవ్, న్యావనంది సూభాష్, మైబూబ్, అబ్దుల్ వాహబ్ బారీ, జనగం మోహన్రెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్కు క్రైస్తవులు అండగా నిలవాలి


మాట్లాడుతున్న తెలంగాణ ఫుడ్స్ ఇన్ ఉమెన్, చిల్డ్రన్, డిజేబుల్డ్ డిపార్ట్మెంట్ చైర్మన్ రాజీవ్సాగర్

నవీపేట, నవంబర్ 22: క్రైస్తవుల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని, క్రైస్తవులు బీఆర్ఎస్కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ ఫుడ్స్ ఇన్ ఉమెన్, చిల్డ్రన్, డిజేబుల్డ్ డిపార్ట్మెంట్ చైర్మన్ మేడే రాజీవ్సాగర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఇండియన్ పెంతోకోస్తు చర్చిలో ఏర్పాటు చేసిన పాస్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో క్రైస్తవుల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బోధన్ ఎమ్మెల్యేగా షకీల్ను గెలిపించాలని అన్నారు. సీఎం కేసీఆర్ తిరిగి మూడోసారి సీఎం అయితే డిసెంబర్ 25న రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వరాలు ప్రటించనున్నారని అన్నారు. దీంట్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తెడ్డు పోశెట్టి, ఫాస్టర్లు నేహమ్యా, రమేశ్, ఆహోరానో, యుసూప్, ఆయా గ్రామాల పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే కాంగ్రెస్ దాడులు

నవీపేట, నవంబర్ 22: ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే షకీల్పై దాడి చేశారని, దీనిని తాము ఖండిస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయంలో ఎంపీపీ సంగెం శ్రీనివాస్తో కలిసి పార్టీ మండల అధ్యక్షుడు వొక్కెర్ల నర్సింగ్రావు, పార్టీ సీనియర్ నాయకుడు తెడ్డు పోశెట్టి విలేకరులతో మాట్లాడారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే షకీల్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా అక్కడున్న కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేపై దాడికి పాల్పడడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్రెడ్డి ప్రోద్బలంతో దాడి చేశారని ఆరోపించారు. మేము కూడా ఎదురు దాడులకు దిగితే మీ పరిస్థితి ఎంటని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు దొంత ప్రవీణ్కుమార్, లోకం నర్సయ్య, ఉమర్, అల్లం రమేశ్, గైని సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

**నిందితులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి**

రెంజల్, నవంబర్ 22: బోధన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి షకీల్కు ప్రజల్లో ఆధరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్రెడ్డి తన అనుచరులతో దాడి చేయించడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూమారెడ్డి, మైనార్టీ జిల్లా నాయకులు రఫిక్, మౌలానా బుధవారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొనాన్రు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి షకీల్ అధికారుల అనుమతి తీసుకొని ఎడపల్లి మండలం జైతాపూర్, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారని పేర్కొన్నారు. నిందితులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థి ఎంపిక

శక్కర్నగర్, నవంబర్22: రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు బోధన్ తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలకు చెందిన రమేశ్ ఎంపికయ్యాడు. విద్యార్థిని బుధవారం కళాశాలలో ప్రిన్సిపాల్ హిదాయ్తుల్లా, పీఈటీ సుధాకర్, ఉపాధ్యాయులు అభినందించారు. రాబోయే రోజుల్లో రమేశ్ మరిన్ని పోటీల్లో ప్రతిభ చాటాలని వారు ఆకాంక్షించారు.


ఎంపికైన విద్యార్థితో ఉపాధ్యాయులు

## శాంతిభద్రతలకు విఘాతం కలగొద్దు


వివరాలు తెలుసుకుంటున్న సీపీ కల్మేశ్వర్

శక్కర్నగర్, నవంబర్ 22: బోధన్ పట్టణంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగనేవార్, ఏసీపీ కేఎం కిరణ్ కుమార్, పట్టణ సీఐ బీడీ ప్రేమకుమార్, సిబ్బందితో కలిసి పరిశీలించారు. బోధన్ పట్టణంలో గుర్తించిన పలు సమస్యాత్మక కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులు, గతంలో ఎలాంటి సంఘటనలు జరిగాయనే విషయాలపై అధికారులతో చర్చించారు. ఆయా ఏరియాల్లో రౌడీషీటర్లపై నిఘా ఉంచాలని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు నమోదు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. ఈనెల 30న పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలని సీపీ కల్మేశ్వర్ సింగనేవార్ స్థానిక పోలీస్ అధికారులను ఆదేశించారు.

# బీఆర్ఎస్తోనే అభివృద్ధి సాధ్యం

- బోధన్ ఎమ్మెల్యే షకీల్ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించిన గులాబీ శ్రేణులు


రెంజల్ మండలం దండిగుట్టలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

బోధన్ రూరల్, నవంబర్ 22: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని, గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని డీసీసీబీ డైరెక్టర్ గిర్దవర్ గంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు బుద్దె రాజేశ్వర్ అన్నారు. బుధవారం బోధన్ మండలంలోని ఊట్పల్లి, అమ్దాపూర్, బెల్లాల్ గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి షకీల్కు మద్దతుగా పార్టీ నాయకులు జోరుగా ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి బోధన్ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేసి షకీల్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, నాయకులు గోపాల్, దాస్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**సాలూరాలో ఎంపీపీ సావిత్రీ రాజేశ్వర్ ప్రచారం**

సాలూరా మండల కేంద్రంలో ఎంపీపీ బుద్దె సావిత్రీ రాజేశ్వర్, ఎంపీటీసీ కండెల సవిత ఆధ్వర్యంలో వార్డు సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు బొట్టు పెట్టి ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని, షకీల్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సాలూర మండలం ఇచ్చినందుకు బీఆర్ఎస్కు ఓటు వేసి కేసీఆర్ రుణం తీర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బండే కళావతి, కల్లూర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**రెంజల్ మండలంలో..**

రెంజల్, నవంబర్ 22: బీఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ షకీల్కు మద్దతుగా ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. దండిగుట్ట, బాగేపల్లి గ్రామాల్లో సర్పంచులు ముళ్లపూడి శ్రీదేవీ కృష్ణారావు, పాముల సాయిలు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. దండిగుట్ట తండా గిరిజనులు కారు గుర్తుకు ఓటువేసి ముడోసారి షకీల్ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు కృష్ణారావు, అగంటి సాయిబాబాగౌడ్, దండిగుట్ట బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు రవినాయక్, రాంచందర్, గోపినాయక్, శంకర్, గంగాస్వామి, రమేశ్, సురేశ్ పాల్గొన్నారు.

**నవీపేట మండలంలో..**

నవీపేట, నవంబర్ 22: మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. లింగాపూర్లో సర్పంచ్ బత్తూర్ సాయిలు, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు టేకు పోశెట్టి అధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికి వెళ్లి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. తుంగినీలో సర్పంచ్ బీరేల్లి విజయా రవీందర్రావు, బి.నరేశ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రదీప్రావు, వెంకట్రావు, భూంరావు, కృష్ణ, అరున్, వినోద్, భూమన్న పాల్గొన్నారు.


సాలూరా మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ బుద్దె సావిత్రీ రాజేశ్వర్


నవీపేట మండలం లింగాపూర్లో ప్రచారం ..